Estd. 1930. Reg. N. M. 3152.

# జమీన్‌రైతు

సంపుటి — 19
సంచిక — 52
★
24—12—48
శుక్రవారం

'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

* సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు * నెల్లూరు * విడిపత్రిక 0-2-0 *



జయపూర్ కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు శ్రీ పట్టాభి

# ★ జన్మంతా పరిశీలనతో సరిపోయెనే కార్యసాధనెప్పుడు?

## లోకాభిరామాయణం
★
చండి జగన్నాథం

ఈ అసంపూర్ణ భారతమేమిటయ్యా? రాజ్యాంగము వచ్చేలాటలా లేక చెప్పినమాటలు కట్టుబడి నడుచుకోవడమా?

నీకు భాషావాదంలో నమ్మకం లేకపోతే - ఆమాట స్పష్టంగా చెప్పి - ఒప్పించి - అన్యమార్గం చూపించు. ఇప్పుడున్న పరిస్థితులలో ఇతరవిషయాలు ఆర్థికముగా - వైజ్ఞానికంగా - భౌగోళికంగా సరిపోతే భాషాప్రయుక్తంగా దేశాన్ని విభజించేపక్షమున్ మరొకవిధమైన విభజనకంటె భాషాప్రయుక్తవిభజన దేశానికి మంచిదని నీవు నమ్మితే - అవని త్వరగా చేసేయ్; గొడవచేయక - కాద టావా - ఇతర విషయాలు అన్నీరి ఆలసియ్యడంలేదటావా - సబబైన కాలపరిమితి నిర్ణయించి ఆలోచించుమని నిర్ణయించు.

ఇవేవీ కాకుండా థార్ కమిటీచేత తైతక్కలాడిస్తావా? అసలీకమిటీని ఎందుకు వేశావ్? 20 ఏండ్లుగా కాంగ్రెసుసంస్థ భాషాయుక్తంగా పరిపాలించింది. అధికారస్వీకారం చేసి ఆ విధంగా దేశాన్ని ప్రభుత్వ వ్యవహారంకోసం విభజించాలని తండి కాంగ్రెసు పెద్ద రాజేంద్రబాబు ప్రజాపరిషత్ అధ్యక్షులై ఈ కమిటీ వేశారు.

భాషాయుక్తంగా చేసే విభజనలో ఒక ప్రమాదం వుంది - లేదనను. భాష పదుగురిని ఏకం చేస్తుంది; అట్లే ఆ పదుగురూ కలిసి మరొకభాషాగం పదుగురిని ద్వేషించగలరు. దీనికి విరుగుడు ఇరుగు—పొరుగు ఐక్యం - సహృద్భావం - అందరికీ సమానమయిన ఏకదేశభాషలో ప్రభుత్వవ్యవహారాలు - అంతరాష్ట్ర విశ్వవిద్యాలయాధికార్లు - హైకోర్టుజడ్జీల మార్పులు ఇత్యాదులు. పెద్దనగరాలను అనేక భాషాయుక్త ప్రభుత్వ ప్రాంతాలుగా వుంచడి - వీలైతే. ఇవన్నీ మంచివే—

అవేవీ కాక, కాలికి బలవంతగట్టునవి దేశంలోగిగ, భాషాప్రయుక్త విభజన అక్కర్లేదని చెప్పడానికా థార్ కమిటీని వేసింది?

ఉత్తరదేశంలో భాషావాద రాష్ట్రీయంగా వచ్చినదే; భాషావారీ ప్రాంతాలలో గగ్గోలు పుట్టె. నరే అట్లయితే తరగతోదవలసిందే; థార్ కమిటీ సూచనలను పునఃపరిశీలన చేయమన్నారు.

జన్మంతా పరిశీలనతో సరిపోయెనే - ఇక నీవు కార్యసాధన చేసేదెప్పుడు?

☘

అఖండజ్యోతి జయపురలో ఆరిపోయిందట! ఆ దీపమా అఖండజ్యోతి! ప్రపంచమునకు దేదీప్యమానమైన ప్రకాశం కల్గించిన మహాత్ముడు అఖండజ్యోతి! ఆజ్యోతి ఆకల్పాంతం ఉంటేదే; ఈదీపాలు ఆరిపోతేపోతాయి.

మానవంలోపల ఆజ్యోతిని వెల్గించవోయ్! మానవుడా, ప్రూండ్రుష్టికి కప్పించే దీపమేదీపమని నమ్మకోకు! అంతఃపక్షువుతో పరికించడం నేర్చుకో! అఖండజ్యోతి అన్నిటిగో, కప్పుతూనే వుంది! మహాత్మాగాంధీ జిందాబాద్!

☘

జ్యోగ్యకర్త డచ్‌వశమైనది. దుర్మార్గులు రాక్షసికంగా నెగ్గినారు - ఇండోనీషియా ప్రజలనాయకులు ఖైదులో వున్నారు - ఆ ప్రజలంతో పోరాటం ఇక మనపోరాటం. అగస్టుతీర్మానం తాత్పర్యం అది - నెహ్రూ మొన్న జయపుర కాంగ్రెసులో చెప్పినమాటే అది.

జోక్యకర్తలోనిగయోగ్యులు అధికారంలోకి రాగలరు. ఇండియా నాయకులను తెంపబెట్టి బ్రిటిష్ ప్రభుత్వం గెల్చిందా? కమ్యూనిస్టు అంతర్జాతీయ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని రక్షించిందా? ఇండోనీషియాలోనూ కమ్యూనిస్టుల వైపరీత్యంగాని - డచ్‌వారి దుర్మార్గంగాని ఆసియాలో శ్వేతముఖుల రాజ్యాన్ని నిల్పలేదు-

ఆగ్నేయాసియా నేతాజీ గావించిన భారత సంగ్రామం - ఇండియాలో ప్రజలుపొందిన స్వరాజ్యసిద్ధి - బర్మా స్వాతంత్ర్యం ఇండోనీషియా ప్రజలకు ప్రోత్సాహకరములు. నేడుకాకుంటే రేపు ఇండోనీషియా జాతీయ పతాకకు విజయం తధ్యం.

☘

త్రిపూరులో మాయవరం అనేరావున మిరాశీదార్లవలన సాగుచేసే రైతులు బాధపడుతున్నారని శ్రీ కె. వి. కుమారప్ప చెప్పగా - ఒక అనధికార విచారణసంఘాన్ని ప్రభుత్వం నియమించింది - సాగుచేసే రైతుల కష్టాలెరిగినవారిని కమిటీలో వేయండి బాబూ - మీకు పుణ్యముంటుంది.

అక్కడి వ్యవసాయపు కూలీలున్నారు - వారి

★ కొరకు 8 వ పేజీ —



జయపూర్ కాంగ్రెసు సభా మంటపాలంకృత ప్రసిద్ధరాజపుటానా చిత్రం.

# అరవిందా! గాంధీజీమరణం నీమౌనం మాన్పించలేకపోయె
# కట్టమంచివారి బహూమానం నీ సందేశాన్ని తెప్పించింది





జయపూర్ మహాసభలకు హాజరైన ప్రభుత్వపెద్దలు: శ్రీ మంగళదాస్ పక్వాసా (సి.పి. గవర్నరు); శ్రీ గాడ్గిల్ (కేంద్రప్రభుత్వ మంత్రి)


— క్రిస్‌మస్ —
శృంగారానికి కొదువలేదు

ఆకర్షణీయమైన
లేతరంగులు
పూవులజిగిబిగిల
మిల్లుగుడ్డలు
ఫారిన్ వాయిల్సు
కొత్తరకాల
సిల్కుచీరెలు
కట్టి
ఆనందాన్ని
వెదజల్లండి

★



భారతీమార్టు : నెల్లూరు - మద్రాసు.

# వాకాటి వీరరాఘవరెడ్డిగారి ధర్మసత్రసమావేశం

—(o)—

## ట్రస్టుబోర్డుయేర్పడి 40 వేల రూ॥ వాగ్దానాలుగూడా జరిగినవి

19-12-48 తేది సా॥ 4 గం॥లకు నెల్లూరు పురమందిరమున రేబాల సుబ్బరామిరెడ్డిగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగినది. జిల్లాలోని పలువురు ప్రముఖులు విచ్చేసిరి. ఈసభకు వాకాటి వీరరాఘవరెడ్డిగారుగూడ వచ్చిరి. అధ్యక్షులు యీ సమావేశ ఉద్దేశ్యమును వివరీకరించిరి. వాకాటి వీరరాఘవరెడ్డిగారు గత 30 సం॥లుగా మద్రాసులో నుండి ఆస్పత్రికివచ్చు రోగులకు విశ్వాసముగా ధనికులు పేదలు లేకుండా నిరంతరం చేస్తున్న ఆవిరామసేవనుగూర్చి పెన్నేలకంటి రాఘవయ్యగారు వుపన్యసించిరి. వాకాటి వీరరాఘవరెడ్డిగారు మాట్లాడుతూ ఆంధ్రదేశమ్నుండి మద్రాసుకు వైద్యంకొరకువచ్చు రోగులు, వారివెంటవచ్చువారలు, తలదాచుకొనుటకు అవకాశంలేకుండా పడుచున్నబాధలంగూర్చిన్నీ అట్టివారినకొరకై ఒక సత్రముండుట అవసరమనిన్నీ. ఆసత్ర నిర్మాణమునకు బెజవాడ రామచంద్రారెడ్డి, దామవరపు రంగారెడ్డి, బెజవాడ శివకోటారెడ్డి, యిందుపూరు వెంకరెడ్డి, రేబాల లక్ష్మీనరసారెడ్డి, అడపాల అప్పిరెడ్డి, నూకలపాటి సుబ్బరామిరెడ్డి మున్నగుప్రముఖులు యిచ్చిన ప్రోత్సాహము వాగ్దానములు మొదలగు విషయములంగూర్చిన్నీ. ఇంతవరకు జరిగిన స్థలసంపాదన వివిధ క్రమములంగూర్చిన్నీ విపులముగా ముచ్చటిస్తూ, ఈ సత్రము తనపేరగాక మరొక దేశనాయకునిపేర నిర్మించుట ఉత్తమమనిన్నీ సలహా చెప్పిరి. అల్లాడి అన్నపూర్ణమ్మగారు మున్నగువారందరు దాన్ని వ్యతిరేకిస్తూ 30 సం॥ల అవ్యాజసేవకుఅంకితంగా ఆ సత్రం వీరారెడ్డిగారిపేరనే నిర్మించాలని ఏకకంఠంగా అభిప్రాయమిచ్చిరి.

### కమిటీనిర్మాణము

ఈసత్రనిర్మాణపాలనకు 15 మంది సభ్యులుగల ఒకకమిటీని యేర్పరచిరి.

కమిటీసభ్యులపేర్లు:- (1) డాక్టర్ యం ఆర్. గురుస్వామి మొదలియార్ (మద్రాసు) (2) బెజవాడ రామచంద్రారెడ్డి. (3) రేబాల లక్ష్మీనరసారెడ్డి. (4) బెజవాడ శివకోటారెడ్డి. (5) ఎ. వి. సుబ్బారెడ్డి. (6) పెన్నేలకంటి రాఘవయ్య. (7) పొణకా కనకమ్మ. (8) వాకాటి వీరరాఘవరెడ్డి. (9) రేబాల పట్టాభిరామిరెడ్డి. (10) వాకాటి సంజీవరెడ్డి. (11) గోగినేని వెంకటసుబ్బయ్య. (12) కంటాబత్తిన రామిరెడ్డి (తిరుపతి ప్రిన్సిపాల్) (13) నెల్లూరు జిల్లాబోర్డు ప్రెసిడెంటు. (14) మద్రాసుకార్పోరేషన్ మేయర్. (15) యీకమిటీవారు కోఆప్టుచేసుకొను సభ్యుడు.

### అధ్యక్ష కార్యదర్శులు

ఈకమిటీకి మద్రాసు సుప్రసిద్ధడాక్టర్ శ్రీ యం. ఆర్. గురుస్వామి మొదలియార్‌గారు అధ్యక్షులుగను. శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు కార్యదర్శి - కోశాధికారిగను ఎన్నుకొనబడిరి.

### సంఘం రిజిష్టరు

ఈసంఘం రిజిష్టరుచేయుటకును. యీసంఘంనిధిని ఆంధ్రాబ్యాంకి మద్రాసు. నెల్లూరు శాఖలలో వుంచుటకును తీర్మానించబడెను.

### ఈసత్రమునకు చందాలువేసిన దాతలు

| | | |
|---|---|---|
| (1) | శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు | రు 10 000 |
| (2) | .. దామవరపు రంగారెడ్డిగారు | రు 10.000 |
| (3) | .. తూకటి కోదండరామిరెడ్డిగారు రు | 5000 |
| (4) | .. చిప్పలపల్లి సుబ్బరామిరెడ్డిగారు | 2500 |
| (5) | .. పుప్పలపల్లి వెంకటరమణారెడ్డిగారు | 2000 |
| (6) | .. నూకలపాటి రామిరెడ్డిగారు | 2000 |
| (6) | .. నూకలపాటి వెంకారెడ్డిగారుఒక బ్లాకు నిర్మించియిచ్చుటకు వాగ్దానము చేసిరి. దానిక్రియం సుమారు 7, 8 వేలు కావచ్చును. | 8000 |

ఇందులో దామవరపు రంగారెడ్డి. తూకటి కోదండరామిరెడ్డి. నూకలపాటి వెంకారెడ్డిగారలు నిర్మించబోవు సత్రములో తమపేర బ్లాకులునిర్మించుటకు అయ్యేదులు భరింతురు. అందువల్ల పైనవుదహరించిన మొత్తాలకంటె హెచ్చుతక్కువలుండవచ్చును.

శ్రీమతి అక్కా శేషమ్మగారు తన స్వంతముగా తనవైతాను కొంత మొత్తమును వాగ్దానముచేసిరి. కాని వీరారెడ్డిగారి ప్రార్థనపై ఒకగది నిర్మించేవిషయము తన భర్తగారితోకలిసి ఆలోచించి చెప్తామనిరి.

బెజవాడ శివకోటారెడ్డిగారు తన విరాళమును వారంరోజులలో చెప్పుతామన్నారు. ఆమొత్తంసుమారు 15. 20 వేల మధ్య వుండవచ్చునని నాఊహ.

ఇంకా ఇదివరకు వాగ్దానాలుచేసిన శ్రీ యిందుపూరు వెంకురెడ్డి - అప్పిరెడ్డికుటుంబము - నూకలపాటి సుబ్బరామిరెడ్డిగారి కుటుంబము - యినమదుగు సుబ్బమ్మగారు మున్నగువారి వాగ్దానములు గూడా యీసందర్భంలో నెరవేరగలవు.

ఇప్పుడువేసిన - చేసియున్న వాగ్దానములుమొత్తములుకలిస్తే సుమారు 80 వేలవరకు దాపుకున్నవి.

ఇక కమిటీ రిజిష్టరుచేసి - మద్రాసులో స్థలమును ప్రభుత్వాన్ని అర్థించి ఉచితంగా సంపాదించి - దాతల ప్రోత్సాహమున కార్యము నెరవేర్చవలసియున్నది.

— మా విలేఖరి.

## NOTIFICATION

తెనాలి డి॥ ము॥ కోర్టులో

O. S. 31 of 47 E. P. 168 of 48.

మద్దినట్ల నారాయణమ్మ .... వాది.

మద్దినట్ల నాగయ్యవగైరాలు .... ప్రతివాదులు

వాదితరపు షెడ్యూలు

గుంటూరు డిస్ట్రిక్టు, దుగ్గిరాలం సబ్ డిస్ట్రిక్టులో చేరిన ఈమనిగ్రామంలో డిక్రీదారులా Charge వుంచబడిన హామీవున్న యీలం కావలసిన స్థిరాస్తి వైనం.

(1) నెం 434 రు పట్టాదాఖలా డి॥ నె 978/7 యు 2-4 ట్లు మిరజమలె యు 1-33 ట్లు మాగాణికి హద్దులు: [తూ] గుమ్మడి వెంగయ్య [ద] మంగళగిరి నరసింహస్వామివారి యీనాం [ప] వ. బకాల్వ [ఉ] గుమ్మడి వెంగయ్య (2) నె 939 పట్టా దాఖలా డి॥ నె 976 రు యు 6-48 ట్లు మిరజమలె యు 0-49 ట్లు హద్దులు: [తూ] కమ్మరి వెంకయ్య [ద] గూడ శేషుమాంబరావు [ప] కరియాం మల్లయ్యవగైరా [ఉ] పంటకాల్వ యీ హద్దులమధ్య యు 0-49 ట్లు వేలంవాయిదా తే 7-2-1949 ది ఉదయం 11 గంటలకు—

M. RAMADOSS,
Pleader for Plaintiff.

కావలి డి॥ ము॥ కోర్టులో

E. P. 61 of 48 O. S. 4 of 45

పులుగుంట్ల గురుస్వామి .... వాది.

పులుగుంట్ల కృష్ణమూర్తి .... ప్రతివాది.

## నోటీసు

యీ నె. బరున వాదిదాయాకు యీ క్రింద షెడ్యూలు దాఖలాస్తిరాస్తి యీకోర్టులో తే 3-1-1949 దిన యీలము జరుగబడును.

షెడ్యూలు

కోవూరుతాలూకా వెంబోడు కొత్తపల్లి గ్రామములో:-(1) నె 71 రు పట్టా మెట్టసర్వే నె 45/1 యు 3-6 ట్లలో నమిష్టిన నగం యు 1-53 ట్లున్నూ యిందుకొని కనిలెదాని వగైరాలున్నూ - నానాజాతి వృక్షములున్నూ-

—సర్కారుహెం రు 150-0-0 లు.

సింగంపల్లి రామమూర్తి.

ప్రతివాది అడ్వొకేట్.


స్వభావ రామణీయకతను వెదజల్లుచున్న
మేలురకం హిందీచిత్రం వంటిది



స్వతంత్రవారి

ద్రోహి ★

3 వ వారం నెల్లూరు వినాయకలో



| | | | | | |
|---|---|---|---|---|---|
| విజయవాడ | - | దుర్గాకళామందిరం | గుంటూరు | - | రాధాకృష్ణ |
| విశాఖపట్నం | - | పూర్ణాథియేటరు | కాకినాడ | - | మెజస్టిక్ |
| విజయనగరం | - | శ్రీకృష్ణసినిమా | | | |
| ఏలూరు | - | పాండురంగ | త్వరలో | | |
| తెనాలి | - | సత్యనారాయణ | అనంతపూరు - చిత్తూరు - బెంగుళూరు - | | |
| గుడివాడ | - | శ్రీనివాస | కర్నూలు - బళ్లారి - కడప - మైసూరు | | |


Printer Publisher & Managing Editor N. V. Rama Naidu Zamin Ryot Power Press 170 Thipparajuvari St., Nellore.